# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

ఆ ప్రాంగణం అంతా కోలాహలంగా వుంది. వివిధ స్థాయిల వయసుగల పిల్లలందరూ యూనిఫామ్ ధరించి ఒకే రకమైన సీతాకోక చిలుకల గుంపును స్ఫురింపజేస్తున్నారు. అనేక రకాలైన శబ్దాలతో సందడిగా ఉందా వాతావరణం. ఇంతకీ అక్కడ జరిగే సందడి?

అది ఒక పెద్ద స్కూలు ఆవరణ. ఆ రోజు అక్కడ పేరెంట్స్ డే మరియు వార్షికోత్సవ సంబరాలు జరుగుతున్నాయి.

పాటలు పాడేవాళ్లు, ఆటలు ఆడేవాళ్ళు, చిన్న నాటకాలు వేసే పిల్లలు రంగు రంగుల బట్టలు వేసుకుని తుళ్ళుతున్నారు. ఫంక్షన్ మొదలైంది. అదే స్కూల్లో చదువుతున్న కిరణ్ కూడా వాళ్లమ్మ నాన్నలతో వచ్చాడు. ముందు వరుసలన్నీ ముఖ్య అతిధులతో నిండిపోగా మధ్యలో కూర్చున్నారు. ఒక్కొక్కరి ప్రసంగాలు అయ్యాయి. పేరెంట్స్‌లో కూడా గొప్ప స్థాయిలో ఉన్నవాళ్లని ప్రత్యేకంగా వేదిక మీదికి ఆహ్వానించారు. వారిచేత కూడా మాట్లాడించారు.

ఆ పేరెంట్స్ వెళుతుండగా వారి పిల్లల ముఖాల్లో సంతోషం. ఆనందంగా కేరింతలు కొట్టారు. కొందరు స్త్రీలు కూడా ఉన్నతస్థానంలో ఉన్నవారు కూడా

## పుత్రోత్సాహం

– టి.పి.హేమమాలిని



నాలుగు మాటలు మాట్లాడారు. అది చూసి కిరణ్ చిన్నారి మనసులో ఏదో వెలితి. తన క్లాసులో ఉన్న పిల్లల అమ్మనాన్నలు పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు. ఎంచక్కా వాళ్ళు స్టేజీమీదకి వెళ్ళి మాట్లాడారు. ప్చ్.. తనకా అవకాశం లేదు. తన తండ్రి ఒక స్కూలు టీచర్ అంతే! తనకే విధమైన గుర్తింపులేదు.

ఫంక్షన్ జరుగుతున్నంతసేపూ కిరణ్ అన్యమనస్కంగానే ఉన్నాడు. బహుమతి ప్రదానం మొదలైంది. కిరణ్ క్లాస్‌మేట్ శ్రీకర్ తండ్రి చేత పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ఇప్పిస్తున్నారు.

అది చూసి శ్రీకర్ చప్పట్లు కొడుతూ "అదిగో మా డాడీ" అంటూ తన పక్కనున్న వాళ్లకి చెబుతున్నాడు. శ్రీకర్ తండ్రి ఆ జిల్లాకు జాయింట్ కలెక్టర్.


కిరణ్‌కి క్విజ్‌లోనూ, వ్యాసరచన పోటీల్లోనూ ప్రైజులొచ్చాయి. కలలో నడుస్తున్నట్లు వెళ్లి అందుకున్నాడు. ఫంక్షన్ ముగిసి ఇంటికొచ్చాడు.

***

## సందేహం



'నాకు చిన్నప్పటినుంచీ టీవీ చూడడం అంటే ఎంతో ఇష్టం. అలాగే ఇంగ్లీష్ సినిమాలు చూసేదాన్ని' అంటోంది అందాలతార ప్రీతీ జింగ్యానీ. సినిమాల్లో నటించడం మొదలెట్టాక షూటింగ్‌లతో బిజీగా ఉన్నా ఇంటికెళ్లాక టీవీ చూడడం నాకలవాటు. అయితే ఈమధ్య వస్తున్న సీరియల్స్ ఆర్టిఫిషియల్‌గా ఉంటున్నాయి. వీటితోపాటు వీసీడీల్లో సినిమాలు చూస్తూ కాలక్షేపం చేసేదాన్ని. ఇప్పుడు సినిమాలు తగ్గిపోయాయి. ముమ్ముందు సీరియల్స్ ప్రభావం వెండితెరపై ఎలా ఉంటుందో?' అని తన సందేహం వ్యక్తం చేసిందీ భామ.




"అమ్మా...అమ్మా" ఏదో పనిలో వున్న సుజాత, కిరణ్ పిలుపుతో "ఏంటి నాన్నా" అంటూ వచ్చింది.

"అమ్మా! నాన్న టీచరుగానే ఎందుకు చేస్తున్నారు? ఏ డాక్టరో, ఇంజనీరో, కనీసం కలెక్టరో అయి ఉండవచ్చుకదా" ఆవేశంగా అడిగినవాడి తీరుకి నవ్వువచ్చింది సుజాతకి. స్కూలు ఫంక్షన్ నాటి నుండి వాడి తీరుని గమనిస్తూనే వుంది. ఏదో ఆలోచిస్తున్నట్లు ఉండడం, తిండి సరిగా తినకపోవడం, అడిగిన దానికి వెంటనే జవాబు చెప్పకపోవడం... ఈ లక్షణాలన్నీ అబ్జర్వ్ చేసిన సుజాత గ్రహించింది వాడి మనసులో ఏదో వెలితి ఏర్పడిందని. తల్లి నవ్వు చూసి ఇంకా ఉక్రోషం కలిగింది.

"అమ్మా! చెప్పు. నాన్న టీచరే ఎందుకయ్యారు?"

"ఆయన చదివిన చదువుకి అదే ఉద్యోగం వచ్చింది"

"ఆ చదువే ఎందుకు చదవాలి? కలెక్టరయ్యే చదువు చదవవచ్చుగా?"

"మరి నువ్విలా ఈ రోజు అడుగుతావని తెలిసుంటే ఆయన ఖచ్చితంగా అదే చదివి ఉండేవారు" వాడికర్థమవదని తెలిసినా చెప్పడానికి ప్రయత్నించింది.

"అమ్మా! నా ఫ్రెండ్సందరి నాన్నలు మంచి ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్ళు ఎంతో గొప్పగా చెప్పుకుంటుంటే నాకు అదోలా వుంటుంది. మా నాన్న కూడా డాక్టరో, లాయరో అయ్యుంటే నేనూ గొప్ప చెప్పేవాడిని కదా"

"చూడు కిరణ్! వాళ్లందరూ గొప్ప స్థానాల్లో ఉండి వుండవచ్చు. డబ్బు ఎక్కువ ఉండవచ్చు. కానీ వాళ్లెవ్వరూ మీ నాన్నలాంటివారు కాలేరు. ఎందుకంటే అన్ని దానాల్లోకి విద్యాదానం గొప్పది. ఎంతటి కలెక్టరయినా, మినిస్టరయినా వారికి చదువు నేర్పేది టీచరే కదా. ఒక టీచరు తన మంచి ప్రవర్తనతో, ఉత్తమమైన బోధనతో ఎంతోమంది గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దుతాడు. అందుకని మీ నాన్నగారు చేసే ఉద్యోగం అన్నింటికన్నా గొప్పది. అలా అని మిగిలిన వారందరూ గొప్పవారని కాదు. ఎవరికి దొరికిన అవకాశాలను బట్టి వారు ఎదుగుతారు. అందువలన తక్కువస్థాయిలో ఉన్నవాళ్ళు చిన్నబుచ్చుకోకూడదు. ఫలానా వారి అబ్బాయి అనిపించుకోవడం గొప్పే. కాదనను. కానీ నువ్వే మంచి చదువు చదివి ఎదిగావనుకో. అప్పుడు ఫలానా కిరణ్ తల్లిదండ్రులని మమ్మల్ని గురించి చెప్పుకుంటారు. అది నీకింకా గుర్తింపు తెచ్చిపెడుతుంది. నువ్వు సంపాదించే ప్రజ్ఞవలన నీకెలాగూ మంచి పేరు వస్తుంది. నీతోపాటు మాకు కూడా గుర్తింపు కలిగితే అదే నిజమైన ప్రతిష్ఠ"

తల్లి దీర్ఘంగా చెప్పిన విషయం సగం అర్థం అయ్యీ, కాకుండా ఉంది కిరణ్‌కి. వాడి బుర్రకు తోచిన సంగతి ఒక్కటే. తను బాగా చదువుకుంటే తనకు డబ్బు, కారు అన్నీ వస్తాయి. ఎదుగుతున్నకొద్దీ ఈ లక్ష్యం స్థిరపడిందే తప్ప చెదిరిపోలేదు. అసలే తెలివైనవాడు కావడంవలన ప్రతి క్లాసులోనూ ముందంజ వేయసాగాడు. తెలివితేటలకు పట్టుదల తోడైంది. కిరణ్‌లోని అకుంఠిత దీక్ష చూసిన సుజాత తన వంతు సాయాన్ని అందించింది. భర్తకు చెప్పి కొత్త కొత్త పుస్తకాలు కొనిపించేది. కొనలేని ఖరీదైన పుస్తకాలు విడుదలైతే లైబ్రరీకి వెళ్లి కావాల్సిన సమాచారమంతా రాసుకుని వచ్చేది. తండ్రి జీతమంతా ఇంటి ఖర్చులకు, తన చదువుకే సరిపోవడంతో కిరణ్ కొన్ని కోరికలను మనసులోనే అణగదొక్కాడు కోపంతో కాదు, తండ్రి మీద జాలితో. భర్త కష్టాన్ని తను కూడా పంచుకోవాలనుకుని తను కూడా చిన్న ఉద్యోగంలోచేరింది. తల్లిదండ్రులిద్దరూ పడే శ్రమ చూసిన కిరణ్ మొక్కవోని దీక్షతో సివిల్స్‌కి ప్రయత్నించసాగాడు. నిద్రలో లేపి అడిగినా చెప్పేటట్లు ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్నాడు. తోటివారు 'నడిచే ఎన్‌సైక్లోపీడియా' అన్న బిరుదునిచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ఎగతాళులు కొనసాగినా భయపడలేదు.

సివిల్స్ ప్రిలిమినరీ అయింది. మెయిన్స్ కూడా జరిగాయి. తనకిష్టమైన ఇంగ్లీష్ లిటరేచర్‌తో పరీక్షకు హాజరైన కిరణ్ మెయిన్స్‌లో ఆలిండియాలో నాలుగోవాడిగా నెగ్గాడు. అసమాన ప్రతిభా పాటవాలు కలిగిన కిరణ్‌కు ఇంటర్

వ్యూలో నెగ్గడం అసాధ్యమేమీకాలేదు. కిరణ్ ఆనందానికి హద్దులులేవు. సుజాత, శ్రీపతిల సంబరం ఉవ్వెత్తున ఎగిసింది. ఊహించని విధంగా అతని సొంత జిల్లాకే కలెక్టర్‌గా పోస్టింగ్ వచ్చింది. ఇది మరీ సంతోషతీరాలకు తీసుకుపోయింది. మంచి బంగ్లా, కారు, నౌకర్లు... అద్భుతమైన జీవితం. సుజాత ఏనాడూ కలలో సైతం ఊహించలేదు. పుత్రోత్సాహంతో సుజాత, శ్రీపతి పులకరించిపోయారు. తను చిన్నారి మనసులో వేసిన బీజం నాటుకుని మహావృక్షమై మంచి ఫలాలనిస్తున్నందుకు సుజాత గర్వించింది. తల్లిదండ్రుల ద్వారా గుర్తింపు రావాలని కోరుకునేకన్నా తామే ఎదిగి సంఘంలో పేరు తెచ్చుకుంటే వారితోపాటు కన్నవారికి కూడా పరువు ప్రతిష్ఠలు ఏర్పడతాయన్న విషయాన్ని నేటి యువతలో ఎంతమంది గుర్తిస్తున్నారు?

***

ప్రాథమికస్థాయి నుంచి కళాశాలస్థాయి వరకూ ఆ ఊరిలోనే చదివి, ఆ జిల్లాలోనే ఉన్న యూనివర్సిటీ నుంచి పిజి అందుకుని, అదే జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన కిరణ్‌కు సత్కార సభ ఏర్పాటుచేసారు. ఒకరి తరువాత ఒకరు పూలమాలలు, శాలువాలు కప్పి నిలువెత్తు మనిషి కనబడకుండా చేసారు.

ముందు వరుసలో కూర్చున్న సుజాత, శ్రీపతి అప్రయత్నంగా కారుతున్న కన్నీటి బిందువులను తుడుచుకునే ప్రయత్నం చేయలేదు. కళ్లనిండా కొడుకుని చూస్తే తమ దిష్టే తగులుతుందేమోనన్న భయంతో మసకగా కన్పిస్తున్న దృశ్యాన్నే చూస్తున్నారు. ముఖ్యుల ప్రసంగాలయ్యాయి. కిరణ్ చదువుకునేటప్పుడు స్కూల్లో మాస్టారు కూడా వచ్చి తనంతతాను ఆశీర్వాదంతోపాటు అభినందనలు అందించారు. కిరణ్ మాట్లాడే సమయం వచ్చింది.

“అందరికీ నమస్కారం. నేను పుట్టి పెరిగి, చదువుకున్న ఈ జిల్లాకే కలెక్టర్‌గా రావడం నాకు చాలా సంతోషంగా వుంది. అయితే నేను ధనవంతుల బిడ్డను కాను. కల కనగానే నెరవేర్చుకునే స్థోమత లేదు. భుక్తికి మాత్రం లోటులేని కుటుంబం మాది. నేనీ స్థాయికి రావడం వెనుక నాకంటే నా తల్లిదండ్రుల శ్రమ, ఆరాటం ఎక్కువ. ఈ విజయం వారిదే. అఫ్‌కోర్స్! అదేమీ గొప్ప విషయం కాదు. తమ బిడ్డలు ఎదగాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. కానీ వీరు మాత్రం తామే గొప్ప స్థాయికి ఎదగాలన్నట్లు కృషిచేసారు.

నాకు కావాల్సినవన్నీ సమకూర్చడానికి వారు కొన్ని త్యాగాలు చేసారు. మా అమ్మ రాత్రి భోజనం చేసేది కాదు. నాన్నగారు పదిహేను కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ స్కూలుకు వెళ్లేవారు, బస్సెక్కితే టిక్కెట్‌కి, స్కూటర్ వాడితే పెట్రోల్‌కి డబ్బు ఖర్చవుతుందని. మా అమ్మ రాత్రిపూట భోజనం చేసేదికాదన్న విషయం నాకు తెలుసన్న సంగతి మా అమ్మకు తెలీదు. తను తినడంలేదన్న సంగతి నాకు తెలిస్తే నేను బాధపడి నా ఏకాగ్రత ఎక్కడ చెదురుతుందోనని నాకు తెలీకుండా జాగ్రత్త పడింది”

ఈ మాటలు వింటున్న సుజాత కళ్లు శ్రావణ మేఘాలయ్యాయి.

“చిన్నతనంలో నాతోపాటు చదువుకునే పిల్లలు పేరెంట్స్ గొప్ప స్థాయిలో ఉండేవారు. వారు మంచి బట్టలువేసుకుని కార్లలోనూ, స్కూటర్లలోనూ వచ్చేవారు. అది చూసి నాకు కినుక ఉండేది. మా నాన్న కూడా ఏ డాక్టరో, లాయరో అయితే నేను కూడా అలా ఉండవచ్చు కదాని మనసులో ఆశ కలిగేది. అంతలోనే ఆ అవకాశంలేదని గ్రహించి నిరాశతో మూలిగేది. అయితే మా నాన్నగారు నాకేమీ లోటు చేయలేదు. ఆయనకి కలిగినంత వరకూ బాగానే చూసుకునేవారు. ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే ఆయన స్కూలుకి వెళ్లిన సమయం తప్ప మిగిలిన టైమంతా నాతోనే గడిపేవారు.

ఆ సమయంలో మంచి కథలు, వీరగాథలు చెప్పేవారు. నాకు తెలియని పాఠాలు బోధపరిచేవారు. బహుశా ఏ డబ్బున్న తండ్రీ కొడుకుతో అంత టైమ్ స్పెండ్ చేసి ఉండేవాడు కాదేమో! నాన్న కూడా కలెక్టర్ అయి ఉండవచ్చు కదా అన్న నా ప్రశ్నకి మా అమ్మ మంచి సమాధానమే చెప్పింది. ఆమె మాటలకు అర్థం ఈనాడు తెలిసింది. నాన్న గొప్పవాడయి నాకు పేరువచ్చే బదులు నేనే గొప్పవాడినయి నాన్నకు పేరు తేవాలి. ఇదే మా అమ్మ నాకు నేర్పిన పాఠం, ఆమె వేసిన పునాది మీద నా ఆశల సౌధం నిర్మించాను. తెలివితేటలనే ఇటుకలు, పట్టుదల అనే సిమెంట్ కలిపి కట్టాను. శ్రమ అనే వెల్ల వేయడంవల్ల అది మరింతగా శోభించింది. ఇప్పుడు నాతోపాటు నా తల్లిదండ్రులు కూడా పేరు పొందారు. వారు ఆనందించారు. అది నాకు ఈ పదవికన్నా ఎక్కువ సంతోషాన్ని ఇస్తోంది. ప్రతి మనిషి సార్థక నామధేయుడు కాలేడు. అది ఏ కొందరికో సాధ్యం. మా అమ్మ నాకు పెట్టిన పేరు కీర్తి కిరణ్. అది నిజమైంది. నా కీర్తి కిరణాలు మా జీవితాల్లో వెలుగులు నింపాయి. దయచేసి యువత అంతా తల్లిదండ్రుల కలలు నెరవేర్చే ప్రయత్నం చేయండి. ఆ విధంగా వచ్చే గుర్తింపు, పేరు శాశ్వతం. జైహింద్” అంటూ కూర్చున్నాడు కిరణ్.

“ఏ తల్లి కన్నబిడ్డో. అలాంటి కొడుకు ఒక్కడుంటే చాలు” జనంలోంచి వచ్చిన మాటలకు పుత్రోత్సాహంతో పులకరించిపోయింది తల్లి మనసు.

★

## రాక్ పైథానులు

ప్రపంచంలో పైథానులు చాలామటుకు వాటి గుడ్లను కాపాడుకుంటాయి. భారతదేశంలో ఆడ కొండచిలువ ఒకసారి వంద గుడ్లు పెట్టి తరువాత అన్నిటినీ ప్రోగు చేస్తుంది. బలిష్టమైన తోక వాటి చుట్టూ చుట్టి పైన తల పెడుతుంది. ఆ గుడ్లకు తగినంత వెచ్చదనం కలగడానికి కండరాలను ఉపయోగించి పరిసర వాతావరణంలో ఉష్ణోగ్రతకంటే అధికంగా ఉష్ణాన్ని కలిగిస్తుంది. అప్పుడప్పుడు నీరు త్రాగడానికి ఆహారం కోసం తప్ప ఇతర సమయాలలో ఇది గుడ్లను విడిచి వెళ్లదు. గ్రుడ్లు పొదగడానికి ఇది ఎంతో శక్తిని వినియోగిస్తుంది.

## ఎగిరే ఉడతలు

ఒక జాతి ఉడతలకు శరీరంలో కాళ్ల మధ్య పలుచటి చర్మం ఉంటుంది. ఇవి రెక్కలులాగా ఉంటాయి. ఇవి ఎగరడానికి సహకరిస్తాయి.

## మెర్క్యురీ

పాదరసం అనేది మెర్క్యురీ లేక క్విక్ సిల్వర్. సహజావస్థలో ఇది ఒక ద్రవరూపంలో ఉండే ఖనిజం. దీనిని బరోమీటర్లు, థర్మామీటర్లు మరియు ఇతర పరికరాలలో ఉపయోగిస్తారు.

- ప్రసాద్

